

ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి హరిప్రియ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు

# గులాబింంచిన బొగ్గుట్ట

## ఇల్లెందు ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
## సభకు లక్షలాదిగా తరలివచ్చిన జనం
## జై కేసీఆర్.. జై జై కేసీఆర్ అంటూ నినాదాలు

దారులన్నీ బొగ్గుట్ట బాటపట్టాయి. నలుదిక్కులా గులాబీ శ్రేణులే దర్శనమిచ్చాయి. మదినిండా అభిమానంతో లక్షలాదిగా జనం తరలిరావడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో బుధవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సీఎం కేసీఆర్ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు ఓపికగా విన్న ప్రజలు ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు. ఉమ్మడి పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన నియోజకవర్గాన్ని ఇంతగా అభివృద్ధి చేసిన విద్యావంతురాలు, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. సభకు హాజరైన జనం జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం హోరెత్తింది.

- ఇల్లెందు, నవంబర్ 1



### ఇల్లెందు సీఎం సభ సైడ్ లైట్స్

- మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రజలు సభా ప్రాంగణానికి రావడం ప్రారంభించారు.
- మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభకు తరలివచ్చారు.
- సభా ప్రాంగణంలో మరోవైపు వేదికపై నిర్వహించిన ధూంధాం కార్యక్రమం ఆకట్టుకుంది.
- సుమారు 85 వేల ప్రజలు మంది సభకు హాజరయ్యారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్ సభా ప్రాంగణ సమీపంలో దిగుతుండగా జనం కేరింతలు కొట్టారు.
- కుర్చీల మీద నించొని సీఎం రాకను ఎదురుచూశారు.
- సాయంత్రం 4:04 గంటలకు సీఎం హెలీకాప్టర్ హెలీప్యాడ్‌లో ల్యాండ్ అయింది.
- 4:13 గంటలకు సీఎం కేసీఆర్ సభా వేదికపైకి చేరుకున్నారు.
- 4:22 గంటలకు ప్రసంగం మొదలుపెట్టిన సీఎం కేసీఆర్.. 4:45 గంటలకు ముగించారు.
- 'రైతుబంధు కావాలా? వద్దా? అని సీఎం కేసీఆర్ అడగగానే ప్రజలంతా చేతులెత్తి 'కావాలి' అంటూ గట్టిగా నినదించారు.
- 'మేం ఢిల్లీ గులాముల కాదు.. ప్రజలే మాకు బాసులు..' అని సీఎం అనగానే ప్రజలంతా కరతాళధ్వనులు వినిపించారు.
- 'హరిప్రియ నాకు బిడ్డ లాంటిది.. నా బిడ్డ కోరిన తరువాత కాదనే పరిస్థితి కాదు..' అనగానే ప్రజలంతా చప్పట్లు కొట్టారు.



వేదికపై గిరిజన కళాకారుల నృత్యాలు



పాటలు పాడుతున్న కళాకారులు



ఇల్లెందు సభకు భారీగా హాజరైన జనం



కొమ్ము పాగా ధరించిన చిన్నారి



సభలో యువతుల సందడి



మధుప్రియ పాటకు గులాబీ జెండాతో నృత్యం చేస్తున్న మంత్రి అజయ్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కృష్ణచైతన్య

### కల్లూరు సభ సైడ్ లైట్స్

- ముఖ్యమంత్రి కేసీఆర్ హెలీకాప్టర్ మధ్యాహ్నం 2:42 గంటలకు సభా ప్రాంగణం సమీపంలో దిగింది.
- సీఎం కేసీఆర్‌కు మంత్రి అజయ్‌కుమార్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.
- 2:50 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సభా వేదికపైకి వచ్చారు.
- 3:02 గంటలకు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగాన్ని మొదలుపెట్టారు.
- 3:35 గంటలకు కేసీఆర్ ప్రసంగాన్ని ముగించారు.
- సత్తుపల్లి పెహల్వాన్ సండ్ర నాలుగోసారి అసెంబ్లీలో అడుగుపెడతారని, ఎంపీ నామా కూడా పెహల్వాన్‌లాగా పార్లమెంట్‌లో అడుగుపెడతారని అన్నారు.
- 'రూ.60, రూ.70 గడియారాలు కావాలా..? ఆత్మగౌరవం కావాలా?' అని సీఎం కేసీఆర్ ప్రశ్నించినప్పుడు.. ఆత్మగౌరవమే కావాలంటూ ప్రజల గొంతులన్నీ ప్రతిధ్వనించాయి.
- సండ్ర వెంకటవీరయ్య ప్రజల మనిషని, ఎవరు ఫోన్‌చేసినా స్పందిస్తారని, ఎంతదూరమున్నా పక్షిలా వాలిపోతారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.
- సండ్ర సీనియర్ నాయకుడని, తనకు దగ్గరి మనిషని, ఆయన ఏపని అడిగినా కాదనని వివరించారు. 70 నుంచి 80 వేల మెజార్టీతో సండ్ర గెలుపు తథ్యమని స్పష్టం చేశారు.
- సభా ప్రాంగణమంతా పూర్తిస్థాయిలో జనంతో నండిపోయింది. రోడ్లపై కూడా జనసందోహం కనిపించింది.
- గాయని మధుప్రియ పాటకు మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర నృత్యం చేశారు. వారితో ప్రజలు కూడా నృత్యం చేసి చప్పట్లు కొడుతూ కేరింతలు, ఈలలతో అలరించారు.






కల్లూరు సభకు భారీగా హాజరైన జనం




మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, చిత్రంలో ప్రజాప్రతినిధులు, నేతలు

# సత్తుపల్లి సత్తా చాటాలె..

## జాతరలా ప్రజా ఆశీర్వాద సభ
## సీఎం కేసీఆర్ సభ సూపర్ సక్సెస్
## గులాబీ వర్ణంతో నిండిన ప్రాంగణం

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరులో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సూపర్ సక్సెస్ అయ్యింది. సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం వినాలనే ఆతృతతో వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలిరావడంతో సభా ప్రాంగణం జాతరను తలపించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలతో అన్ని రంగాల్లో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, వెంటపడి పని చేయించుకునే ఎమ్మెల్యే సండ్ర పనితీరును మెచ్చుకుంటూ సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగానికి ప్రజలు హర్షధ్వానాలు ప్రకటించారు. చప్పట్లు, ఈలలు, కేరింతలు కొడుతూ మద్దతు పలికారు. సీఎం కేసీఆర్ రాక సందర్భంగా కల్లూరు ప్రాంతమంతా గులాబీ రంగు జెండాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో నిండిపోయింది. ఎటుచూసినా జన సందడే కనిపించడంతో పండుగ వాతావరణం కనిపించింది.

- సత్తుపల్లి, నవంబర్ 1



సభలో కేసీఆర్ అభిమానుల కేరింతలు



కేసీఆర్‌కు జై కొడుతున్న అభిమానులు



సభలో బీఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహం



సభకు తరలివచ్చిన బీఆర్ఎస్ అభిమాన తరంగం